www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 7 డిసెంబర్ 2025

3న శతాధిక కవి సమ్మేళనం

ప్రజాశక్తి- కడప అర్బన్

వైఎస్ఆర్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో తెలుగులో తొలి ప్రబంధానికి శ్రీకారం చుట్టిన ఆంధ్ర కవితా పితామహుడు అల్లసాని పెద్దన నడయాడిన పెద్దన పాడు గ్రామంలో అల్లసాని పెద్దన విగ్రహం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా జనవరి 3న శతాధిక కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'అల్లసాని పెద్దన జీవితం – సాహిత్యం' అనే అంశంపై కవులు పద్యాలు కానీ, కవితలు కానీ రాయవచ్చని, ఐదు పద్యాలు లేక 20 లైన్లలో కవిత ఈనెల 30లోగా పంపాల్సి ఉంటుందన్నారు. పాల్గొనే కవులను శాలువా, జ్ఞాపికతో సత్కరిస్తారని పేర్కొన్నారు. పద్యాలు, కవితలు పంపాలనుకునేవారు 7700003399కు వాట్సప్ చేయాలని తెలిపారు. ఆ తర్వాత వచ్చిన కవితలు స్వీకరించబడవని పేర్కొన్నారు.

వాడివేడిగా జడ్పి సమావేశం

- అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్
- డిఎంహెచ్ఓ తీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం
- రైతాంగ సమస్యలపై వాగ్వివాదం
- జగన్ అసెంబ్లీ, డిఆర్సికి వచ్చి మాట్లాడమనండి : ఎమ్మెల్యే 'వరద'
- వైద్యులు సమయపాలన పాటించేలా చూడాలి : ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం వాడీ వేడీగా సాగింది. జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పి చైర్మన్ రాంగోవిందరెడ్డి అధ్యక్షతన ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తోపాటు, ప్రభుత్వ విప్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, జడ్పి సిఇఒ ఓబులమ్మ, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, పి. రామసుబ్బా రెడ్డి, రామచంద్రా రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జెడ్పి చైర్మన్ రాంగోవిందరెడ్డి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పూల మాల వేసి నివాళులు అర్పించారు.

సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతున్న జడ్పి చైర్మన్

రైతాంగ సమస్యలపై వాగ్వివాదం

ఆశించిన స్థాయిలో వర్షాలు పడడంతో అన్ని జలాశయాల్లో పూర్తి సామర్థ్యంతో నీరు నిల్వ ఉందన్నారు.ముఖ్యంగా రైతాంగ సమస్యలపై ప్రతిక్ష పార్టీ అధికార పక్షాన్ని ప్రశ్నించింది. రైతులు పండించిన పండటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వ ఆదుకోవడం లేదంటూ వైసిపి జడ్పిటిసిలు, ఎంపిపిలు వాపోయారు. టిడిపి తరపున ఎంఎల్సి రామగోపాల్రెడ్డి, ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి జోక్యం చేసుకుంటూ వైసిపి హయాంలో రైతులకు చేసింది ఏమీలేదంటూ చెప్పారు. దీంతో వైసిపి, టిడిపి ప్రజా ప్రతినిధుల మధ్య కొంత సేపు వాగ్వివాదం చేటు చేసుకుంది. జడ్పి సమావేశంలో తీర్మాణం చేసి ప్రభుత్వానికి పంపించగలమని, అసెంబ్లీలో మాట్లాడితే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని, వైఎస్ జగన్మోహన్రెడ్డికి అసెంబ్లీకి, డిఆర్సి సమావేశాలకు వచ్చేలా ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు చూడాలని ఎంఎల్ఏ వరదరాజులరెడ్డి వ్యాఖ్యానించారు. అంతదూరం అవస రమం లేదని, ముందుకు ఇక్కడ నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వైసిపి జెడిపిటిసి, ఎంపిటిసిలు సూచించారు. రైతాంగ సమస్యలపై పార్టీలకు అతీతంగా ముందుకు వెళ్లాలన్నారు. రైతాంగ సమస్యలపై తీర్మాణం చేయాలని సభ్యులు కోరారు. అరటి రైతుకు గిట్టబాటు ధర రావడంలేదని వైసిపి సభ్యులు ప్రస్తావించగా పులివెందులలో బానానా ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు ఎవరూ ముందుకు రావడం లేదని, దీనికి కారణం వైసిపి నాయకుల బెదిరింపులే కారణ మని ఎమ్మెల్సీ రామగోపాల్రెడ్డి వ్యాఖ్యానించారు. యూరోప్లో యుద్ధం కారణ ంగా అక్కడ కొనగోలు శక్తి తగ్గిపోయి ఎగుమతులు పడిపోయాయని చెప్పారు. జెడ్పి చైర్మన్ రామగోవిందరెడ్డి జోక్యం చేసుకుని రైతాంగ సమస్యలపై తీర్మాణం చేసి ప్రభుత్వానికి కలెక్టర్ ద్వారా పంపిస్తామని పేర్కొన్నారు.

డిఎంహెచ్ఓ తీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం..

సర్వసభ్య సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు తీరుపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు ఫోన్ చేస్తే తీయడం లేదన్నారు. ఎమ్మెల్సీ రామగోపాల్రెడ్డి జోక్యం చేసుకుని ప్రజాప్రతినిధుల ఫోన్ తీయకుంటే, సామాన్య ప్రజల పరిస్థితి ఏంటన్నారు. ఇక్కడ ఉన్న ఎంఎల్సిలు,ఎంఎల్ఎలు, జెడ్పిటిసిలు, ఎంపిపిల నంబరు అధికారులు సెల్ఫోన్లో ఫీడ్ చేసుకోవాలని చెప్పారు. 24 గంటలకు కలెక్టర్ మీటింగ్లో ఏ అధికారి ఉండరని, మీటింగ్ పూర్తయిన తరు వాత మాట్లాడాల్సిన బాధ్యత డిఎంహెచ్ఓపై ఉందని హితవు పలికారు. వివిధ శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

ఆక్రమాలకు పాల్పడితే వైద్యులను డిస్మిస్ చేస్తామని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ స్పష్టం చేశారు. వికలాంగుల పింఛన్ల అర్హులకు మాత్రమే అందాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందని పేర్కొన్నారు. వేంపల్లి జెడిపిటిసి రవికుమార్రెడ్డి చెప్పినట్లు వికలాంగత్వ శాతం గుర్తించడంలో వైద్యులు అక్రమాలకు పాల్పడితే డిస్మిస్ చేస్తామని హెచ్చరించారు. దళారీ వ్యవస్థ ఉండకూడదని తెలి పారు. ఇలాంటి విషయాలు ప్రజా ప్రతినిధుల దృష్టికి వస్తే తానకు సమాచారం ఇవ్వాలని కోరారు.వైద్యులు సమయపాలన పాటించేలా చూడాలని ఎంఎల్సి రామచంద్రారెడ్డి కోరారు.

సమస్యలు లేవనెత్తుతున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్

ప్రజాప్రతినిధులు, అధికా రులు అంకిత భావం, కార్యదీక్షతో ముందడుగు వేసి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి కొరత లేకుండా చూడాలని కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. చాలా మండలాల్లో భూగర్భ జలాలు కూడా సంతప్తి కరంగా ఉన్నాయన్నారు. మరో రెండు కార్లు పంటల సాగుకు కూడా అవసరమైన జలాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. మన జిల్లాలో కేవలం ఎగుమతులకు మాత్రమే ఉపయోగపడే కెపి ఉల్లి రకం పంటను ఈ సారి అధికంగా పండించారని చెప్పారు. బంగ్లాదేశ్, సౌత్ ఈస్ట్ దేశాలకు కొన్ని విదేశాంగ సమస్యల కారణంగా ఎగుమతులు ఆగిపోయాయని పేర్కొన్నారు. కెపి రకం అధిక దిగుబడిని నిల్వచేసే కాకపోవడంతో కొంతమేర రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని దాదాపు 14 వేల ఎకరాలు ఉల్లిరైతులకు ఇన్ పుట్ సబ్సిడీని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దష్టిసారించి రైతులను ఆదుకోనుందన్నారు. అవసరం లేనిచోట్ల ప్రధాన రాష్ట్ర, జాతీయ రహదారుల్లో స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని ఆర్అండ్బి అధికారులకు సూచించారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం తీర్మాణాలు చేశారు. వాటిలో గిట్టుబాటు ధర లేక నష్టపోయిన ఉల్లి, అరటి రైతులను ఆదుకునేందుకు, జిల్లాలోని ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న వివిధ రకాల పోస్టులను భర్తీ చేసేందుకు ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను వైఎస్ఆర్ కడప జిల్లాలోనే కొనసాగించాలనే మెజారిటీ సభ్యుల ప్రతిపాదనలను సర్వసభ్య సమావేశం ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని జడ్పి చైర్మన్ తెలిపారు. సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి

కార్యకర్తలే పార్టీకి అండ : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - కలసపాడు

కార్యకర్తలే పార్టీకి అండ అని ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, పార్టీ రాష్ట్ర ఆర్గనైజేషన్ అధ్యక్షులు వజ్ర భాస్కర్రెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోనే మొదటిసారిగా గ్రామ స్థాయి కమిటీ ఏర్పాటు సమావేశాన్ని కలసపాడు మండలం తెల్లపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీని పటిష్టం చేయడానికి గ్రామ స్థాయి నుంచే కమిటీల రూపంలో బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షులు నిర్ణయించారని పేర్కొన్నారు. ఈ నెల 15 లోపు అన్ని కమిటీలను ప్రకటించాలని ఆదేశం చినట్లు గుర్తుచేశారు. ప్రతి గ్రామంలో పార్టీకి అభిమానులు, చురుకైన కార్యకర్తలను గుర్తించి కమిటీల్లో చేర్చాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, సెంట్రల్ ఆఫీసు పరిశీలకులు శివా రెడ్డి, నియోజకవర్గం బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మండల పార్టీ మండల అధ్యక్షులు సగిలి సుదర్శన్, రాజుపాలెం సర్పంచి సుధా రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి చిత్త రాజశేఖర్ రెడ్డి, కడప రమణారెడ్డి, తెల్లపాడు ఎంపిటిసి బసిరెడ్డి నారాయణరెడ్డి, సర్పంచి జయన్న, పులి వీరారెడ్డి ఐటి వింగ్ ప్రెసిడెంట్ వాడు బాసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పలు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్, డైమండ్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

విభిన్నమైన భారతదేశ వివాహ వారసత్వాన్ని వేడుకగా చేసుకుంటూ బ్రైడ్స్ ఆఫ్ ఇండియా 15వ ఎడిషన్ ప్రచారాన్ని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కడప షోరూంలో ప్రారంభించామని చైర్మన్ ఎం.పి. అహమ్మద్ పేర్కొన్నారు. శనివారం కడప షో రూమ్లో బంగారు, రత్నాలు, వజ్రాభరణాల ప్రత్యేకమైన కలెక్షన్లతో ఈ నెల 6 నుంచి 2026 జనవరి 18 వరకు ప్రదర్శన, అమ్మకాలు ఉంటాయని తెలిపారు. వినియోగదారుల కోసం బంగారు, అన్ కట్, రత్నాభరణాలపై విఎ ఛార్జీలు 30 శాతం వరకు, వజ్రాల విలువపై 30 శాతం తగ్గింపు ఉంటుందని చెప్పారు. ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆభరణాలు ప్రదర్శిస్తున్న మహిళలు

ప్రమాదాల నివారణకు సూచనలిస్తున్న ఆర్డిఒ చంద్రమోహన్

నేషనల్ హైవేలో ప్రమాదాల నివారణకు చర్యలు : ఆర్డిఒ

ప్రజాశక్తి-గోపవరం

నేషనల్ హైవేలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని బద్వేల్ ఆర్డిఒ ఎ. చంద్రమోహన్ పేర్కొన్నారు. మండల ంలోని మడకలవారిపల్లె సమీపంలో నేషనల్ హైవేలో తరచుగా చోటు చేసు కుంటున్న రోడ్డు ప్రమాదాల శనివారం ప్రమాదకర మలుపులు, రోడ్డు వెడల్పు, ట్రాఫిక్ , రాత్రి వేళల్లో లైటింగ్ సమస్యలు వంటి అంశాలను పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితులపైనా, అక్కడ అవసరమైన భద్రతా చర్యలపైనా అధికారులతో చర్చించారు. రోడ్డు విస్తరణ, డివైడర్ల మరమ్మతులు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, స్ట్రీట్లైటింగ్ బలోపేతం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాల రక్షణను అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుం టున్నామని, ప్రమాదాలు తగ్గించే దిశగా సమర్థవంతమైన చర్యలు తీసుకునేందుకు నేషనల్ హైవే అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో, గోపవరం తహశీల్దార్ శ్రీ భువన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్, నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.

శివానందపురంలో రోడ్లను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : 15వ డివిజన్ శివానందపురం రోడ్డు నంబర్ 4,5లో సిమెంట్ రోడ్డు ఇప్పటివరకు మూడు దఫాలుగా టెండర్లు వేసి అలాగే వదిలేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకుని రోడ్లను పూర్తి చేయాలని సిపిఎం కడప నగర కమిటీ నాయకులు దాసరి నరసింహ పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే మాధవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరం 15వ డివిజన్లలో రోడ్డు సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రోడ్లన్నీ అధానంగా ఉన్నాయని చెప్పారు. కార్పొరేషన్ టెండర్ల విషయంలో చాలా జాప్యం కొనసాగుతుందని తెలిపారు. దీనికి కారణం చాలా తక్కువకు కోడ్ చేయడమేనన్నారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ సారి టెండర్లలో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ నాయకులు కుమారస్వామి రెడ్డి, ప్రవీణ్, శివ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సామాజిక సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - కడప : సేవకులు కేకే సుధీర్ ఉభయ రాష్ట్రాల్లో విశేషమైన ఆధ్యాత్మిక బోధనలు చేస్తూ సామాజిక సేవలు చేయడం ఆదర్శనీయమని పాస్టర్ పి. మహేష్ అన్నారు.కడప నగరంలోని 48వ డివిజన్, కృపా కాలనీలో గల స్థానిక ప్రార్థనా మందిరంలో పాస్టర్ పి.మహేష్ ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన కె.కె.సుధీర్ ను అత్యంత ఆత్మీయంగా శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో వి. సుబోస్ చంద్రబోస్, పి రవితేజ, జయరాజు, రమేష్ బాబు, దేవదానం, బి థామస్, మాణిక్యం పాల్గొన్నారు.

కడప ఉక్కు.. శంకుస్థాపనలకే పరిమితమా?

ప్రజలను మోసగిస్తున్న ప్రభుత్వాలు
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఉక్కు పరిశ్రమ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-జమ్మలమడుగు

కడప ఉక్కు పరిశ్రమ ప్రహరీకే పరిమితమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం సున్నపురాళ్లపల్లి, పెద్దదండ్లూరు గ్రామాల మధ్య జెఎస్డబ్ల్యు ఆధ్వర్యంలో వేసిన ఉక్కు పరిశ్రమ శిలాఫలకాను సందర్శించారు. అనంతరం స్థానిక ఆర్అండ్బి గెస్ట్హౌస్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ ప్రాంత్రాన్ని పరిశీలిస్తే ప్రహరీ తప్ప ఏమీ నిర్మించలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం పనులను వేగవంతంగా చేయాలని చెప్పడం తప్ప చేసేది ఏం లేదన్నారు. రాష్ట్ర విభజనలో భాగంగా కేంద్ర ప్రభుత్వమే నిర్మించాల్సిన ఉక్కు పరిశ్రమను ఇన్నాళ్లపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక ప్రజలను, జిల్లా ప్రజలను మోసం చేస్తూ వస్తున్నాయన్నారు. జెఎస్డబ్ల్యు నిర్మిస్తుందని చెప్పి అది కూడా నిర్మించలేని పరిస్థితిలో ఉందన్నారు. రైతులు దాన్యం ఆర పోసు కోవడానికి మాత్రమే ఉపయోగపడుతుందని పరిశ్రమ నిర్మించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఆరు నెలల నుంచి యువతకు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాటలు తప్ప పని చేసింది లేదన్నారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు అభివృద్ధి చెందడం లేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ మాయలో నుంచి రాష్ట్ర ప్రభుత్వం బయటికి వచ్చి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. రైతులకు మద్దతు ధర లేక ధాన్యం రోడ్లపై ఆరబోసుకోవడం జరిగిందన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నిచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు కానీ ఆచరణలో విఫలమయ్యారన్నారు. జిల్లాలో అరటి, పత్తి, శనగ ఇతర పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారు. అరటి, పత్తి ధరలు దారుణంగా పడిపోయాయన్నారు. హార్టికల్చర్ హబ్గా రాయలసీమను మారుస్తామని చెప్పి హబ్బులకు ఆత్మహత్యల్లాగా మార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో రైతులు రూ.లక్ష కోట్లు నష్టపోయారన్నారు. కూటమి ప్రభుత్వం పల్లెలను వల్లకాడులా మారుస్తున్నారని, కార్పొరేట్ కనుసనల్లో పనులు జరుగుతున్నాయన్నారు. విజన్ 2047 చెబుతూ ఈ ఐదు సంవత్సరాల పాలనా కాలానికి చరమగీతం పాడుతున్నారన్నారు. ఎప్పుడో ఉన్న సంవత్సరాన్ని ముందుచూపి ప్రస్తుతం ఉన్న సమయాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో చెప్పలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలన్నారు. కేంద్రం ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్ర మలు నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మనోహర్, రామ్మోహన్, అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు సత్యం, సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి ముంతాజ్, సిపిఎం జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి ఏసుదాసు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్, ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరణాల శివనా రాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్, సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, ఉపా ధ్యక్షులు వినయ్, డివైఎఫ్ఐ జమ్మలమడుగు ఉపాధ్యక్షులు సుభహన్, పట్టణ సహాయ కార్యదర్శి మహేష్, సిపిఎం నాయకులు కొండయ్య, లక్ష్మీనారాయణ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన పాలకులు

- సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బంగారురావు

కడప నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు

ప్రజాశక్తి - కడప

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పాలకులు విస్మరించారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు ధ్వజమెత్తారు. శనివారం కడప నగరంలోని హరిత హోటల్ సమావేశ మందిరంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర 9వ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం ఏమీ లేదన్నారు. బరితెగించి కార్పొరేట్ సంస్థలకు సంపద అంత దోచిపెడుతున్నారన్నారు. సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య మాట్లాడుతూ హక్కుల సాధనకు పోరాటాలే మార్గమనిన్నారు. సామాజికంగా అణిచివేతకు గురైన అన్ని వర్గాల ప్రజల కోసం, కార్మికుల కోసం, ఉద్యోగుల కోసం, విద్యార్థుల సమస్యల కోసం సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో బిజెపి, ఎన్డిఎ కూటమి పాలన సాగుతుందన్నారు. కార్పొరేట్ దోపిడికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలన్నారు. రాష్ట్రంలో విధ్వంస పాలన ప్రజల జీవితాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం, విధ్వంసం చేస్తుందన్నారు. వామపక్ష ఉద్యమం ద్వారా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. బానిసత్వపు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. యావత్ కార్మిక వర్గాన్ని అణచివేసే విధంగా నాలుగు నల్ల చట్టాలు తీసుకువచ్చారన్నారు. హక్కులు కాలరాయపడ్డాయని పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలంటే బలమైన వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2014లో కడపలో ఉక్కు పరిశ్రమకు అప్పటి పాలకులు శంకుస్థాపన చేశారన్నారు. ఇప్పటివరకు ఉక్కు పరిశ్రమకు పునాది రాయి పడలేదన్నారు. పౌర హక్కులను, ప్రజల, రైతుల, కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ప్రజాస్వామ్య వాదులందరూ కలిసి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్మాద చర్యలు, మతోన్మాదం పెరిగే ప్రమాదం ఉందన్నారు. వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ప్రజల్లో చైతన్యాన్ని పెంచి బలమైన వామపక్ష ప్రజా ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఆదిశగా వామపక్ష పార్టీలు ప్రయత్నం చేసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా అందరిని ఐక్యం చేసి పోరాటాలు సాగించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పొలిట్ బ్యూరో సభ్యులు భట్టాచార్య, శంకర్, కేంద్ర కమిటీ సభ్యులు చంద్రమోహన్, మూర్తి, రాష్ట్ర నాయకులు హరినాథ్, జనార్ధన్, అర్జునరావు, రాందేవ్, సన్యాసిరావు, వాసుదేవరావు, గొడుగు సత్యనారాయణ, అప్పలరాజు, కళావతి, ఉదయ్ కుమార్, సిపిఐ ఎంఎల్ జిల్లా అధ్యక్షులు బందెల ఓబయ్య, అన్ని జిల్లాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు కడప నగరంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

హోమ్ గార్డుల సేవలు అభినందనీయం : ఎస్పి

ప్రజాశక్తి - కడప అర్బన్ : పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ అందరి మన్ననలు చూరగొంటున్న హోమ్ గార్డుల సేవలు అభినందనీయమని ఎస్పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ కొనియాడారు. 63వ హోమ్ గార్డుల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో శనివారం వేడుకలను ఎస్పి ప్రారంభించారు. హోమ్గార్డుల పెరేడ్ను పరిశీలించి, గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ హోమ్ గార్డుల వ్యవస్థ పోలీస్ బలగాలకు సహాయకారిగా, ఒక బలంలా ఆవిర్భ వించిందని పేర్కొన్నారు. ఎఎస్పి కె. ప్రకాష్బాబు మాట్లాడుతూ ఒకప్పుడు వాలంటరీ ఆర్గనైజేషన్గా ప్రారంభమై ప్రస్తుతం హోమ్గార్డుల సేవలం దించిన విభాగం లేదంటే అతిశయోక్తి లేదన్నారు. అనంతరం విధుల్లో అత్యుత్తమ పనితీరు కనబరచిన హోమ్గార్డులకు, క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఉద్యోగ విరమణ పొందిన హోమ్ గార్డుకు రూ. 4,12,510 ఆర్థిక సాయం చెక్కు అందజేశారు.

అధికారిక లాంఛనాలతో డిఎస్పి అంత్యక్రియలు

ప్రజాశక్తి - కలసపాడు : 11వ బెటాలియన్ అలసిస్టెంట్ కమాండెంట్గా విధులు నిర్వహిస్తూ మండలంలోని అక్కివారిపల్లెకు చెందిన కందుల వెంకట్ రెడ్డి (60) శుక్రవారం గుండెపోటుతో మృతిచెందారు. అంత్యక్రియలను శని వారం ఆయన స్వగ్రామమైన అక్కివారిపల్లెలో అధికారిక లాంభనాలతో నిర్వహి ంచారు. ఎపిఎస్పి 11వ బెటాలియన్ కమాండెంట్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, నివాళులర్పించారు. కార్యక్రమంలో కలసపాడు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కెవికె ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె : రాష్ట్రీయ కెమికల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (ఆర్సిఫ్) సంస్థ సహకారంతో, ఉటుకురు కెవికె ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఇప్ప పెంట గ్రామంలో పశుసంవర్దకశాక వారు ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వ హించారు. కార్యక్రమంలో కెవికె పశువిజ్ఞాన శాస్త్రవేత్త, సురేష్ కుమార్రెడ్డి మండల సహాయక సంచాలకులు శ్రీధర్ లింగారెడ్డి పాల్గొని రైతులకు పశువుల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం శిబిరంలో పశువైద్య అధికారి శివరామి రెడ్డి గ్రామంలోని పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సుమారు 90 పశువులకు వివిధ వ్యాధులపై చికిత్స, ఖనిజ మిశ్రమాల పంపిణీ, డివార్మింగ్, చర్మవ్యాధుల నిర్ధారణ వంటి సేవలను అందించారు. పాలః ఉత్పత్తి తగ్గుదల, పాదవ్యాధులు, జీర్ణ సమస్యలు వంటి వాటికి తక్షణ చికిత్స ఇచ్చారు. అనంతరం పశువుల రిప్రొడక్షన్ మేనేజ్ మెంట్ను మెరుగు పరచేందుకు కృత్రిమ గర్భధారణ కార్యక్రమాన్ని నిపుణుల బృందం నిర్వహి ంచారు. హీట్ డిటెక్షన్, పోషకాహార నిర్వహణ,ఖనిజాల ప్రాముఖ్యతపై రైతులకు సవివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఇప్పపెంట గ్రామ సచివాలయ సిబ్బంది నరేష్,రఫీ పాల్గొన్నారు.

విశ్లేషణలు ప్రగతికి పట్టుకొమ్మలు

ప్రజాశక్తి - కడప అర్బన్ : గణాంక విశ్లేషణలు వ్యాపార రంగంలోనూ మానవ జీవితంలోనూ ప్రగతికి పట్టుకొమ్మలని యోగి వేమన విశ్వవిద్యాలయం రిజి స్ట్రార్ ఆచార్య పి.పద్మ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం, కడపలోని బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్, 'క్రాస్–ఫంక్షనల్ మేనేజ్ మెంట్ అనలి టిక్స్ ఫర్ బిజినెస్ సక్సెస్' జాతీయ వర్క్షాప్ శనివారం అన్నమా చార్య సేనెట్ హాల్లో నిర్వహించారు. వర్క్ షాప్ కన్వీనర్, డిపార్ట్మెంట్ హెడ్ పి. సరిత అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య పి. పద్మా మాట్లాడారు.

నిరాహార దీక్షలో నినాదాలు చేస్తున్న నాయకులు

ఒంటిమిట్టను కడప జిల్లాలోనే ఉంచాలి

- నిరాహార దీక్షల్లో జెఎసి నాయకులు

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

గత ప్రభుత్వం రాయచోటిని అన్నమయ్య జిల్లాగా ప్రకటిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలు ఆందోళనలు చేయడంతో ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడపలోనే ఉంచారని, ప్రస్తుత ప్రభుత్వం రెండు మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపడం దారుణమని జెఎసి నాయకులు పేర్కొన్నారు. శనివారం ఒంటిమిట్ట మండల కేంద్రంలో ఒంటిమిట్టను కడపజిల్లాలోనే ఉంచాలని నిరాహార దీక్షలు చేప ట్టారు. దీక్షలను అన్నమాచార్య విద్యా సంస్థల చైర్మన్ మోదుగుల పెంచలయ్య, సీనియర్ న్యాయవాది రామదాసు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్.వి. రమణ, టిడిపి నాయకులు బొబ్బిలి రాయుడు ప్రారంభించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటిమిట్టను ఎట్టి పరిస్థితుల్లో అన్నమయ్య జిల్లా రాయచోటిలో కలిచేందుకు అంగీకరించబోమని పేర్కొన్నారు. మండ లాన్ని కడప జిల్లాలో ఉంచడమా లేదంటే రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేయడం తప్ప వేరే మార్గం లేదన్నారు. తమ సమస్యను శాంతి యుతంగానే నిరాహార దీక్షలతో సాధించుకుంటామని జెఎసి నాయకులు పేర్కొన్నారు. మొదటి రోజు దీక్షలో ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు చైర్మన్ గంగిరెడ్డి వైస్ చైర్మన్ కట్ట యానాదయ్య సామ్రాట్ సుబ్బారెడ్డి లక్ష్మీనరసయ్య కుర్చున్నారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గజ్జల నరసి ంహారెడ్డి, టిడిపి క్లస్టర్ నాయకులు తుమ్మలపెంట ఈశ్వరయ్య, బాల మునయ్య, ఎల్లయ్య, చల్ల రోశయ్య, సుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్య, శివ, నాయకులు పాల్గొన్నారు.

దేశం మానం తీసిన మోడీ

ప్రజాశక్తి - కడప : అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ మానం ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసివేసిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ విమర్శించారు. కడపలోని తన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు రోజుల నుంచి ఇండిగో విమాన సంస్థ ద్వారా నడవాల్సిన సుమారు 15 వందల విమానాలను అర్ధాంతరంగా రద్దు చేశారన్నారు. దీంతో దేశ విదేశాల్లో ఉన్న ఇండిగో విమానాల ప్రయాణికులు నరకయాతన పడుతున్నారన్నారు. పర్యవసానంగా ప్రజలు ఊహకందని విధంగా నష్టపోయారని పేర్కొన్నారు. కనీసం విమాన సర్వీసులు కూడా నడపలేని చేతకాని ప్రధానిగా నరేంద్ర మోడీ మిగిలిపోతున్నారనిఆరోపించారు. మోడీ ప్రభుత్వం విమాన ప్రయాణికుల గురించి పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

భూమిపూజ చేస్తున్న బీటెక్ రవి, ఎంపిడిఒ శ్రీనివాస్‌రెడ్డి

గ్రామ స్వరాజ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

గ్రామ స్వరాజ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పులివెందుల నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ రవి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నంద్యాలపల్లెలో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. గ్రామపాలన సజావుగా సాగడానికి, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి పంచాయతీ భవనాలు ఎంతో కీలకమన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి, జోగిరెడ్డి, ఎంపిడిఒ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ సుధాకర్‌రెడ్డి, ఉపాధి పథకం ఎపిఒ జయ భారతి పాల్గొన్నారు.

కమిటీల ఎంపికలో వైసిపి నాయకులు

వైసిపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

వైసిపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో విజయం కోసం పాటుపడాలని ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి, మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి కోరారు. మైదుకూరు మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానికంగా వైసిపి మండల కమిటీ, అనుబంధ కమిటీ, ఖాజీపేట పంచాయితి కమిటీ, అనుబంధ కమిటీ ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో వైసిపి బలోపేతనికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కేసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటి మాజీ చైర్మన్ డీఎల్ శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తూరు వెంకట సుబ్బయ్య, మైదుకూరు రైతు విభాగం అధ్యక్షులు జి.నాగిరెడ్డి, మండల యువత అధ్యక్షుడు వెంకటరమణ, మండల నాయకుడు కొండారెడ్డి, ఏటూరు శివారెడ్డి, శివారెడ్డి, సర్పంచ్‌లు కృష్ణారెడ్డి, చిన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, బుజ్జీ, ఎంపిటిసి చంద్ర, మైనారిటీ నాయకులు ఉస్మన్, షబ్బీర్, మాజీ ఎంపిటిసి మనోహర్, మిడుతూరు మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, బీసీ ఉపాధ్యక్షుడు రంగయ్య, మధు ఓబులరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టెక్నాలజీ వైపు ముందడుగు వేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె

భవిష్యత్తు క్వాంటం టెక్నాలజీల వైపు ముందడుగు వేసేందుకు ఆర్జీయూకేటీ విద్యార్థులు సిద్ధం కావాలని హైదరాబాద్‌కు చెందిన సి-డిఎసి అభిజిత్ తేజ్ వడ్డెబోయిన పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఇడుపులపాయి ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లో క్వాంటం కంప్యూటింగ్ వర్క్‌షాప్‌నకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. నాల్గవ రోజు జరిగిన శిక్షణలో విద్యార్థులలో విశేష ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఆధునిక క్వాంటం అల్గారిథంలపై లోతైన శిక్షణ ఇచ్చారు. గ్రోవర్ ఆల్గారిథమ్, డాయ్చ్ ఆల్గారిథమ్, పలు ముఖ్యమైన క్వాంటం కోర్ కాన్సెప్ట్‌ను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా అభిజిత్ తేజ్ వివరించారు. శిక్షణ అనంతరం అభిజిత్ తేజ్‌ను డైరెక్టర్ కుమార స్వామి గుప్తా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎఒ పెనుకొండ రవి కుమార్, అకాడమిక్ డీన్ డౌండ్కర్ రమేష్ కైలాస్, ఆర్అండ్‌డి కో-ఆర్డినేటర్ డాక్టర్ రత్న కుమారి, క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, జాయింట్ కో-ఆర్డినేటర్ భాస్కరయ్య, క్వాంటం టెక్నాలజీ అసోసియేట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కార్తిక్ కుమార్‌రెడ్డి, డాక్టర్ అరుణ్‌కుమార్ రెడ్డి, క్యాంపస్ మేనేజ్‌మెంట్ విభాగం పవన్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

అభిజిత్ తేజ్‌ను సత్కరిస్తున్న డైరెక్టర్ కుమార స్వామిగుప్తా

క్రైం కార్నర్

ముగ్గురు దొంగలు అరెస్టు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

కలమల్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇల్లూరు గ్రామంలో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ సునీల్‌కుమార్ రెడ్డి తెలిపారు. కలమల్ల పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఎస్ఐ మాట్లాడుతూ పొలాల్లోని త్రీ ఫేస్ కేబుల్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి అందులోని రాగి వైరు తీసుకెళుతున్న వీరిని అరెస్టు చేశామన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో యానాది కాలనీకి చెందిన తీకారపు అసోబు, తీకారపు రాము, మల్లికా సుబ్బరాయుడును అరెస్టు చేశామన్నారు. వీరు ఎర్రగుంట్ల, జమ్మలమడుగు, ముద్దనూరు, కొండాపురం, పెద్దముడియం మండలాల్లో దొంగతనాలు చేశారని తెలిపారు. ఇల్లూరు గ్రామం రైల్వే బ్రిడ్జి వద్ద అరెస్టు చేసి, వారి వద్ద ఉన్న రాగి వైరును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వివరించారు. వీరిని కమలాపురం కోర్టుకు హాజరుపరిచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్ఐ ప్రభాకర్, పోలీసులు పాల్గొన్నారు.

దొంగల అరెస్టు చూపుతున్న ఎస్ఐ, ఎఎస్ఐ

నెరవేరని స్వచ్ఛ సంకల్పం

పిచ్చిమొక్కలతో దర్శనం - నిరుపయోగంగా వ్యర్థ పదార్థాలు నింపే తొట్లు

మూలన పడిన చెత్త సేకరణ సైకిళ్లు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో 22 గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన వ్యర్థ పదార్థాల నుండి సంపద సృష్టి కేంద్రాల వద్ద ఉంచిన తొట్లు నిరుపయోగంగా మారాయి. వ్యర్థ పదార్థాలు గ్రామాల్లో ఎక్కడా కనిపించకూడదనే ఉద్దేశ్యంతో ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించేదుకు 2018లో స్వచ్ఛభారత్‌లో భాగంగా సంపద నుండి సృష్టి కేంద్రాలను 22 గ్రామపంచాయతీలో ఏర్పాటు చేశారు. వీటికి అనుసంధానంగా సిమెంట్ ఇటుకలతో ఒక్కో పంచాయతీలో 20కిపైగా తొట్లను నిర్మించారు. గ్రీన్ అంబాసిడర్లు ప్రతి ఇంటి నుంచి వ్యర్థ పదార్థాలను సేకరించి తొట్లలో తడి, పొడి చెత్తగా వేయాల్సి ఉంటుంది. తద్వారా ఎరువులు తయారు చేసి రైతులకు విక్రయించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. వీటి నిర్వహణకు ప్రతి ఇంటికి రోజుకు రూ.2వంతున వసూలు చేయాలని భావించారు. ఇది క్షేత్ర స్థాయిలో అమలు చేయడం సాధ్యం కావడం లేదు. గ్రీన్ అంబాసిడర్లను నియమించి వేతనాలు కూడా అరకొరగా చెల్లిస్తున్నారు. ఉన్నతాధికారులు పథకాన్ని అమలు చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నా క్రింది స్థాయిలో అది నెరవేరడంలేదు. వివిధ కారణాలతో ఆచరణకు నోచుకోవడం లేదు. గతంలో టిడిపి హయాంలో నిర్మించిన సంపద సృష్టి కేంద్రాలు దెబ్బతినడంతో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింతర్వాత మర మ్మతులు చేపట్టి పెండింగ్ పనులను చేపట్టి రంగులు వేసి పథకాన్ని మళ్లీ ప్రారంభించారు. వీటి నిర్మాణాలను ప్రారంభించి అయిదేళ్లు పూర్తయినప్పటికీ అమలు జరగకపోవడంతో తొట్లల్లో పిచ్చిమొక్కలు మొలకెత్తి నిరుపయోగంగా మారాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినప్పటికీ వీటి నిర్వహణ మాత్రం గాలికి వదిలేశారు. చెత్త సేకరణపై మాత్రం శిక్షణలు, సమావేశాలు తరచూ నిర్వహిస్తూ ప్రజా ధనాన్ని వృథా చేస్తూ కాలయాపన చేస్తున్నారనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన సంపద సృష్టి కేంద్రాలను ఉపయోగంలోకి తీసుకొస్తే ప్రభుత్వం భావించిన స్వచ్ఛ భారత్ సంకల్పం అమలుకు నోచుకుంటుంది. చాపాడు మండల పరిధిలోని లక్ష్మీపేట గ్రామంలోని చెత్త నుండి సంపద కేంద్రంలో ఎరువులు తయారు చేసి కొంత కాలం అమ్మకాలు చేపట్టారు. ప్రస్తుతం అక్కడ కూడా కార్యక్రమం కొనసాగడం లేదని తెలుస్తోంది. 22 గ్రామపంచాయతీలలో పథకాన్ని అమలులోకి తీసుకువస్తే ఉపయోగకరంగా ఉంటుంది. లేదంటే తొట్లల్లో పిచ్చి మొక్కలు పెరిగి పనికిరాకుండా పోతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అన్నవరంలో తొట్లలో పెరిగిన పిచ్చిమొక్కలు

బిఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులు

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైసిపి నేతలు

ప్రజాశక్తి - వేంపల్లె

భారత రాజ్యాంగం వేత్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మండల ఎస్సీ సెల్ కన్వీనర్ కమతం రాజా ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్లలో అం బేద్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగంలో అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం అనే భావ ప్రక టనకు సమన్యాయం రాజ్యాంగంలో పొందుపరిచినట్లు చెప్పారు. టిడిపి ఎస్సీ సెల్ కన్వీనర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో తహశీల్దార్ హరినాథ్‌రెడ్డి అం బేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. టిడిపి కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ ఎస్.రామ మునిరెడ్డి అంబేద్కర్ వర్ధంతి వేడు కలు నిర్వ హించారు. ఆయా కార్యక్రమాల్లో వైసిపి మండల ఉపాధ్యక్షులు మున్నీర్ బాషా, వృషభాచలేశ్వర స్వామి దేవ స్థానం మాజీ చైర్మన్ కుగ్రాకుల వెంక టేష్, వార్డు మెంబర్లు గణేష్, ముత్యాల అంజి, వైసిపి నేతలు సుధాకర్, ప్రసా ద్, రమేష్, టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, ఆర్ఐ లోకేష్, వి ఆర్ఓలు ఓబయ్య, సుబ్బరాయుడు, డీలర్లు నాగిరెడ్డి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

కడప : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఎస్‌సి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షుడు కంచుపాటి బాబు ఆధ్వర్యంలో శనివారం వైసిపి జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

పోరుమామిళ్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని కడప జిల్లా కమిటీ ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు జక్కుల కిరణ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని యానాది కాలనీలో గ్రామస్తుల అడవి బిడ్డలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎకెఎన్ మండలాధ్యక్షులు మోటపోతుల యోహాన్, యూత్ ప్రెసిడెంట్ అభిషేక్, పోరుమామిళ్ల వర్కింగ్ ప్రెసిడెంట్ చాటకొండు విజయప్రతాప్, పట్టణ అధ్యక్షులు జింకతోటి విజయ్, శ్రీపతి కిషోర్,కళాసాగర్,మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

కాశినాయన : భారతదేశ రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. పోరుమామిళ్ల పట్టణంలో శనివారం అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సాధన కమిటీ కన్వీనర్ ప్రసాద్, కొండ నరసింహారెడ్డి, శంకర్, మౌలాలి, మాజీ సైనికులు శేఖర్ రెడ్డి, రామయ్య, సత్యం, సద్దాం, రామారావు, వీరయ్య, పీరారెడ్డి పాల్గొన్నారు.

కలసపాడు : మండలంలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం మనదేశంలో అన్ని వ్యవస్థలు పరిపాలన చేస్తున్నాయని పేర్కొన్నారు. వైసిపి నియోజకవర్గ అబ్జర్వర్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి, పార్టీ అధ్యక్షులు సగిలి సుదర్శన్, సుధా రామకృష్ణారెడ్డి , ఐటి వింగ్ ప్రెసిడెంట్ మధుసూదన్‌రెడ్డి, డిఎల్‌డిఎ చైర్మన్ మాధవరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ నాగార్జున, విజయ్ కుమార్, ప్రసాద్, అంబేద్కర్, జాన్ బాబు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఖాజీపేట : భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని అంబేద్కర్ కూడలిలోని ఆయన విగ్రహానికి ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, విద్యా సంస్థల ప్రతినిధులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి సీనియర్ నాయకులు సందుల నాగశివారెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ మాజీ చైర్మన్ ఇట్టేం శ్రీరాముల యాదవ్, నాగపట్నం రామసుబ్బయ్య, మైదుకూరు నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షులు తుట్టే రాము యాదవ్, లక్కు పుల్లారెడ్డి, విద్యుత్ కాంట్రాక్టర్ ఏసుపాదం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గున్నంపాటి వెంకటరమణ, మైనారిటీ నాయకులు షేక్ హాజీ గౌస్, మహేష్ ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : దిగువ నేలటూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెవివి నాయకులు దేవదత్తం మాట్లాడుతూ అంబేద్కర్ కీర్తిని కొనియాడారు. రిటైర్డ్ ఎఎస్ఐ వేదనాయకం, రిటైర్డ్ లైబ్రేరియన్ దేవ సహాయం, ఉపాధ్యాయులు మీనాకుమారి, సభ్యులు భాస్కర్, విజయరావు, మల్లి పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెవివి నాయకులు

వరి రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

మొంథా, దిత్వా తుపానుల వల్ల వరి పంట నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని వరి రైతులు కోరు తున్నారు. వరుస తుపానుల తాకిడీకి మండల పరిధిలో 300 ఎకరాలకు పైగా పంట నేలకొరిగింది. మొర్రాయపల్లి, చెంచుపల్లి, మడూరు, అన్నవరం, రాజువారి పేట, సోమాపురం, సిద్ధారెడ్డిపల్లి, బద్రిపల్లి గ్రామాల పరిధిలో వరి పంట దెబ్బతింది. నేలకొరిగిన వరి పంటను కట్టలు కట్టించాలంటే రైతుకు అదనంగా ఆర్థికభారం పడుతుంది. వరి సాగు వలన నష్టాలు వస్తున్నాయని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. వ్యవసాయ అధికారులు నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని వేడు కుంటున్నారు.

మొర్రాయిపల్లె వద్ద నెలకొరిగిన వరి పంట

మెటీరియల్ అందుకున్న విద్యార్థినులతో ఎంఇఒ, ఉపాధ్యాయులు

దాతలు ముందుకు రావడం హర్షణీయం : ఎంఇఒ

ప్రజాశక్తి - ఖాజీపేట

పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం హర్షణీయమని ఎంఇఒ నాగస్వర్ణలత పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల శనివారం 10వతరగతి చదువుతున్న 92 మంది విద్యార్థినులకు 'నేస్తం సేవా సంస్థ' ఆధ్వర్యంలో కోటయ్యగారి గురుమోహన్ సహయంతో స్టడీ మెటీరియల్ అందజేశారు. ముఖ్యఅతిథిగా ఎంఇఒ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ, ఉపాధ్యాయులు సరస్వతి, సుభద్రమ్మ, మీ కోసం ఆర్గనైజషన్ పుల్లగూర విష్ణువర్ధన్, కోటయ్యగారి గురుమోహన్, నేస్తం సేవా సంస్థ చైర్మన్ కోగటం కొండారెడ్డి, సభ్యులు ఉపేంద్ర, చెన్నకేశవరెడ్డి, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

సరుకులు పంపిణీ చేస్తున్న లాయర్ కరుణాకర్‌రెడ్డి

వికలాంగులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాల సందర్భంగా శనివారం స్థానిక వికలాంగుల కమ్యూనిటీ భవనంలో లాయర్ కరుణాకర్‌రెడ్డి దివ్యాంగులకు నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ వికలాంగుల పట్ల వివక్షత ప్రదర్శించరాదన్నారు. వారిపై జాలి, ప్రేమ, కరుణ చూపి తమ వంతు చేయూతను అందించాలన్నారు. కరుణాకర్ రెడ్డి తండ్రి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం 30 మంది వికలాంగుల కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. వికలాంగుల సంఘం అధ్యక్షులు రఘునాథరెడ్డి దాతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నక్కలపల్లి కొండారెడ్డి, విక లాంగులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌ను శుభ్రం చేస్తున్న సిబ్బంది

సిఇఒ ఆదేశాల మేరకు షెడ్ శుభ్రం

చాపాడు : మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో శనివారం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో శుభ్రపరిచారు. శుక్రవారం జడ్పీ సిఈఓ ఓబుళమ్మ, డివిజనల్ అభివృద్ధి అధికారి రామాంజనేయులు గ్రామంలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్‌లో చెత్త, చెదారం చూసి ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే షెడ్‌ను వాడుకలోకి తీసుకురావాలని ఆమె ఆదేశించారు. ఆ మేరకు అప్రమత్తమైన అధి కారులు శుభ్రం చేసే ఏర్పాట్లు చేపట్టారు. డిప్యూటీ ఎంపిడిఓ హరినాథ్, సర్పంచ్ నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుమలత ఆధ్వర్యంలో వ్యర్థ పదార్థాలను తొలగించారు. డ్రెయినేజీ కాలువలో పూడికతీత పనులు చేపట్టారు.

ఓటర్ల జాబితాలో సవరణలు చేపట్టాలి

ప్రజాశక్తి - చాపాడు

ఓటర్ల జాబితాలో సవరణలు చేపట్టడంపై బీఎల్ఓలు దృష్టి సారించాలని మైదుకూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శాంతమ్మ తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సభ భవనంలో శని వారం ఆమె డిఎల్ ఓలకు ఓటర్ల జాబితా సవరణపై అవగాహన సమావేశం నిర్వహించారు. చాపాడు మండల వ్యాప్తంగా 32, 564 మంది ఓటర్లు ఉం డగా, వీరిలో 11, 811 మంది ఓటర్లకు చెందిన నివాస డోర్ నెంబర్‌ను మార్చా లన్నారు. 2002 ప్రకారం ఓటర్ల జాబితాలో కుటుంబ పెద్ద తండ్రి డోర్ నెంబర్ ఉండేదని, ప్రస్తుతం విడి పోయిన కుటుం బీకు లకు డోర్ నెంబర్లు మారాయన్నారు. ఎన్నికల ఓటింగ్ ప్రక్రియలో అనువుగా ఉండేలా కుటుంబ పెద్ద డోర్ నెంబర్ కిందికి కుటుం బీకుల ఓటర్ల జాబితాను మార్చాలని సూచించారు. బిఎల్ఓలు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వివరాలను సేకరించి నమోదు చేయాలని సూచించారు. చాపాడు, మైదుకూరు మండలాల తహశీల్దార్లు రమా కుమారి, రాజ సింహ నరేంద్ర, ఎంపీ డీఓ కార్యాలయ ఏవో రామానుజం పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

కడప జిల్లా, వేంపల్లె మండలం, వేంపల్లె గ్రామంలోని జండామాన్‌వీధిలో నివాసం ఉన్న **కోగటం షేక్. దర్బార్, తల్లి కోగటం షేక్. ఇమాబీకి** సంబంధించిన ఒరిజనల్ డాక్యుమెంట్ పోయినది. డాక్యుమెంట్ నెంబర్ **1189/2004, సర్వే నెంబర్, S.NO: 553.1,** 4 ఏకరాల పొలానికి చెందిన ఒరిజనల్ డాక్యుమెంట్ జిరాక్స్ కోసం వెళ్లేటప్పుడు పోయినది. దొరికిన వారు **9885512504** నెంబర్‌కు సమాచారం ఇవ్వాలి.

IN THE COURT OF THE MACT IVth, ADDL. DISTRICT JUDGE, ANANTHAPURAMU
M.V.O.P. No: 27/2025

Between:
Poola Lakshmi Narayanamma and others **..Petitioners**
AND
Araveti Muni Raju and others **...Respondents**

NOTICE TO RESPONDENT NO:1 &2

R1: Araveti Muni Raju, S/o. Araveti Madhusudhan Raju, D.No. 10/111. Brahmina Street. Chennuru, Kadapa District.
(Driver of car bearing No.AP-39-LC-6183)
R2: R.Venkata Raju S/o Kotam Raju, D.No. 6/137-4, Upstair, Sankarapuram, Bharathi Baar street, Kadapa.

Where as the petitioner's has filed a claim petition against you and the same is posted to 23-12-2025 for your appearance. you are hereby directed to appear before the hon'ble court either in person or through an advocate duly instructed on 23-12-2025 at 10:30 A.M. failing which the matter will be heard and decided exparte.

(By order of the court)
D. SHAFIULLA,
G.RAMKISHORE REDDY,
Advocates, Ananthapuramu
Cell No: 9700019711.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT KADAPA
O.S.No. 292/2025

Y. Siva Prasad, Son of Y. Narayana Swamy, aged about 57 years, Hindu, Business, residing at D. No.706, MIG-2, KPHB Colony, Phase-III, Hyder bad. (Phone No.8555041061) Sivaprasad.yadam 1966@gmail.com. **...Plaintiff**

Vs

P.S.Krishna Geetha, Wife of B.Chandra Sekhar, aged about 60 years, Director, M/s Sumathi Chitra Chit Funds Pvt.Ltd., House-wife, Hindu, resident of D.No.42-528-2, N.G.O.Colony, Kadapa City and District. (Phone No.70360 98335) Mail Id not Known. **...Defendant No.5**

SUMMONS

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా వాది, ప్రతివాది నెం.5 అయిన మీ పైన దాఖలు చేసిన వాజ్యం 19.12.2025వ తేదీన ప్రతివాది నెం.5 అయిన మీ హాజరుకు గాను వాయిదా ఉన్నది. కావున ప్రతివాది నెం.5 అయిన మీరు 19.12.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఖుద్దున గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెల్పిన మహారాజశ్రీ కోర్టులో హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకోవలెనని లేని యెడల మీ పరోక్షముగా తీర్మాణించబడును.

//By Order of the Court//
C.VIJAYA PRASAD
Advocate,
Kadapa.
Cell: 9866878945.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT KADAPA
I.A.No. 272/2025
O.S.No. 292/2025

Y. Siva Prasad, Son of Y. Narayana Swamy, aged about 57 years, Hindu, Business, residing at D. No.706, MIG-2, KPHB Colony, Phase-III, Hyder bad. (Phone No.8555041061) Sivaprasad.yadam 1966@gmail.com. **...Peitioner/Plaintiff**

Vs

P.S.Krishna Geetha, Wife of B.Chandra Sekhar, aged about 60 years, Director, M/s Sumathi Chitra Chit Funds Pvt.Ltd., House-wife, Hindu, resident of D.No.42-528-2, N.G.O.Colony, Kadapa City and District. (Phone No.70360 98335) Mail Id not Known. **...Respodent/Defendant No.5**

NOTICE

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా పిటీషనర్, రెస్పాండెంట్ నెం.5 అయిన మీ పైన దాఖలు చేసిన పిటీషనులో 19.12.2025వ తేదీన రెస్పాండెంట్ నెం.5 అయిన మీ హాజరుకు గాను వాయిదా ఉన్నది. కావున రెస్పాండెంట్ నెం.5 అయిన మీరు 19.12.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు ఖుద్దున గానీ లేదా వకీలు వకీలు ద్వారా గానీ పై తెల్పిన మహారాజశ్రీ కోర్టులో హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకోవలెనని లేని యెడల మీ పరోక్షముగా తీర్మాణించబడును.

//By Order of the Court//
C.VIJAYA PRASAD
Advocate,
Kadapa. Cell: 9866878945.

IN THE COURT OF THE HON'BLE 4TH ADDITIONAL JUNIOR CIVIL JUDGE: KADAPA
O.S.NO: 814 OF 2020

CHAPIDI BHU DEVI, Wife of Chapidi Venkata Subba Reddy, Hindu, aged about 61 years, residing at Door No: 9/120-A, Kapu Street, Mannuru Village, Rajampeta PLAINTIFF Mandal, Kadapa District.. **...Plaintiff**

Vs

PILLIMANCHALA NARAYANAMMA, HAVING DIED HER L.R'S
1) P.M.ANASUYA DEVI, Wife of Gorla Prabhakar Reddy,Daughter of late P.M.GANGI REDDY & late PILLIMANCHALA NARAYANAMMA, Hindu, aged about 48 years,
2) P.M.MURDULA, Wife of Lomada Bhuvaneswar Reddy, Daughter of late P.M.GANGI REDDY & late PILLIMANCHALA NARAYANAMMA, Hindu, aged about 36 years,
Both are Residing at Door No: 7/22, Jaya Nagar Colony, KADAPA CITY. **...Defendants NO: 5 & 8**

SUMMONS TO THE DEFENDANT NO: 5 & 8 UNDER ORDER 5 RULE 1 & 5 C.P.C

Whereas the Plaintiff filed the suit against you & others being the Defendants for recovery of debt due under the suit Pronote/s and the said suit stands posted on 12-12-2025 for your due appearance. Therefore, you being the Defendants No: 5 & 8 hereby instructed to appear before the Hon'ble Court on 12- 2-2025 at 10-30 AM either personally or through an Advocate failing which the matter will be decided as exparte against you.

//By Order of Hon'ble Court//
S.MD.KHALEEL GHOUSE
& P.ABBAS KHAN
Advocate for the Plaintiff